# మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

## - మాదకద్రవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సమాచారం ఇవ్వండి - జిల్లా ఎస్పి జగదీష్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త

మాదకద్రవ్యాలకు సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1972కు సంబంధించి బోర్డును అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పి పి.జగదీష్ పేర్కొన్నారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్‌లోని మినీకాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎన్‌సిఒఆర్‌డి జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మలోలతో కలసి జిల్లా ఎస్పి పి.జగదీష్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వినియోగం, అక్రమ రవాణా, అమ్మకాలు, వంటి అంశాలపై సమాచారం అందచేయాలన్న సమాచారాన్ని ప్రజలకు తెలియచేయాలన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ఎస్పి జగదీష్



పాల్గొన్న అధికారులు

మాదకద్రవ్యాలు వినియోగిం చడం వల్ల కలిగే నష్టాలపై ఫ్లయర్స్ కార్డ్స్ హెచ్‌డి రూపంలో చేసి అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, కళాశాలలు, ప్రజల సమూహంగా వుండే ప్రాంతాల్లో ఏర్పాటు చేసి యువత మరియు ప్రజల్లో అవగాహన కలిగిం చాలని అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలతో పాటుగా జైళ్లకు పంపడం జరుగుతుం దన్న సమాచారాన్ని యువత కు పూర్తి అవగాహన చేయాలన్నారు. మాదకద్రవ్యల పై ఈగల్ టాస్క్ ఫోర్స్ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగిందని వీరు అనునిత్యం గమనిస్తూ వుంటారని ఎస్పి తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్‌పి శ్రీనివాస్‌రావు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడి అర్చన, జిల్లా వ్యవసాయ అధికారిణి ఉమామహేశ్వరమ్మ, ఆర్‌ఐఒ వెంకటరమణనాయక్, తదితరులు పాల్గొన్నారు.

# శాప్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బొమ్మినేని శివ

## - విజయవాడ తుమ్మల కళాక్షేత్రంలో ప్రమాణ స్వీకారం చేయించిన క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

అనంతపురం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త

విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం అట్టహాసంగా జరిగింది. అనంతపురం నగర తెలుగుయువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ శుక్రవారం శాప్ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. శాప్ చైర్మన్ రవినా యుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి క్రీడా శాఖామంత్రి రాంప్ర సాద్‌రెడ్డి, విజయవాడ ఎంపి కేశినేని చిన్నిలు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఇటీవల శాప్ చైర్మన్‌గా నియమితులైన అనంతపురం అర్బన్ నియోజకవర్గం తెలుగు అధ్యక్షులు బొమ్మినేని శివ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపి కేశినేని చిన్ని, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడుల సమక్షంలో సహచర డైరెక్టర్లతో కలిసి ప్రమాణ స్వీకారం చేసి, బాధ్యతల ను చేపట్టారు. తనకు ఈ అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, శాప్ చైర్మన్ అని మిని రవినాయుడు, అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లకు బొమ్మినేని శివ కృతజ్ఞతలు తెలియచేశారు.



బొమ్మినేని శివను సన్మానిస్తున్న దృశ్యం

# నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్, 22ఏ సమస్యల పరిష్కారానికి చర్యలు

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 27 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం రాత్రి జిల్లాస్థాయి డాటెడ్ ల్యాండ్స్ కమిటీ, డిఎల్‌సి, డిఎల్‌ఎస్‌సి సమావేశాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిషేధిత జాబితాలో ఉన్న డాటెడ్ ల్యాండ్స్‌ని, 22ఏ భూములను తొలగించేందుకు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వస్తున్న అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో 22ఏకు సంబంధించి 19 క్లెయిమ్స్‌ని విచారించడం జరగగా, అందులో 12 ఆమోదించగా, 3 తిరస్కరించగా, 4 దరఖాస్తులను పునః పరిశీలించాలన్నారు. డాటెడ్ ల్యాండ్స్‌కి సంబంధించి 28 క్లెయిమ్స్‌ని విచారించడం జర గగా, అందులో 24 క్లెయి మ్స్‌ని ఆమోదించగా, 4 క్లెయి మ్స్‌ని పునఃపరిశీలిం చాలన్నా రు. ఈ సమావేశంలో జాయిం ట్ కలెక్టర్ శివ్‌నారాయ ణ్‌శర్మ, డిఆర్‌ఓ ఏ.మలోల, ఆర్డీఓలు కేశవనా యుడు, వసంతబాబు, కలెక్టరే ట్ ఈ సెక్షన్ సూపరిం టెండెంట్ రియా జుద్దీన్, ఆయా మండలాల తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

# జర్నలిస్టులకు స్పౌజ్ వర్తింపుపై తీర్మానం

అనంతపూరం కల్చరల్, జూన్ 27 ప్రభాతవార్త

జర్నలిస్టులకు ఉద్యోగ, ఉపాధ్యాయ బదిలీల్లో స్పౌజ్‌ను వర్తింపజేయాలని ఏపీయూడబ్ల్యూజే తీర్మానించింది. ఈ తీర్మానాన్ని శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన ఆ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చెరువు శ్రీనివాసరెడ్డి ప్రవేశపెట్టారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర 36వ మహాసభలు రెండు రోజుల పాటు ఒంగోలులో జరిగాయి. ఇందులో భాగంగా చివరి రోజైన గురువారం ఆ యూనియన్ పలు తీర్మానాలను ప్రవేశపెట్టింది. వాటన్నింటినీ సభ్యులందరూ చప్పట్లతో ఆమోదం తెలిపారు. ఉద్యోగ ఉపాధ్యాయ బదిలీల్లో ఆర్టీసీ, ఎల్ఐసి, కేజీబీవీ లాంటి వాటిలో పనిచేస్తున్న వారికి కూడా స్పౌజ్ వర్తింప చేస్తున్నారని, ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఈ విషయం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అమలు అయ్యేలా చూస్తామని హాజరైన పలువురు ప్రభుత్వ పెద్దలతో పాటు యూనియన్ రాష్ట్ర నాయకులు హామీ ఇచ్చారు. ఇంకా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు, పెన్షన్లు వారి పిల్లలకు ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలో కళాశాలలో ఉచిత విద్య, అక్రిడేషన్లు లాంటి పలు తీర్మానాలను ప్రవేశపెట్టారు.




రాష్ట్ర 36వ మహా సభలలో మాట్లాడుతున్న ఏపీయూడబ్ల్యూజే నేతలు

# నార్పల మండలం గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టండి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ .. భక్తులకు అసౌకర్యాలు కలగకుండా పోలీస్ బందోబస్తు పై సమీక్ష

నార్పల జూన్ 27, ప్రభాతవార్త

నార్పల మండలం గూగూడు గ్రామంలో జరగనున్న బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఐపీఎస్ ఆదేశించారు. ఈనెల 27 వ తేదీ నుండీ ప్రారంభమై జులై నెల 07 వ తేదీ వరకు గూగూడు కుళ్లాయస్వామి బ్రహ్మోత్సవాలు జరుగునున్నాయి. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా మరియు పటిష్ట భద్రతా చర్యలు చేపట్టడంలో భాగంగా జిల్లా ఎస్పీ శుక్రవారం గూగూడు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలలో భాగంగా చిన్న సరిగెత్తి, పెద్ద సరిగెత్తి, జలధి కార్యక్రమాలకు భక్తులు భారీ ఎత్తున గూగూడుకు తరలి వచ్చే అవకాశం ఉందన్నారు. లక్షల సంఖ్యలో వచ్చే భక్తాదులకు తగ్గట్టుగానే భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ముందుగా... గూగూడులో వెలసిన శ్రీ కుళ్లాయస్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వార్ల దేవాలయాలను డీఎస్పీ, సి.ఐలతో కలసి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం.... ఆలయాల పరిసరాలను, అగ్నిగుండం, పికెట్లు, బందోబస్తు పాయింట్లు, గ్రామంలోని రహదారులు, పార్కింగు స్థలాలను పరిశీలించారు. గూగూడు బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించడమే జిల్లా పోలీసుశాఖ లక్ష్యమన్నారు. స్థానిక పోలీసులతో పాటు జిల్లా హెడ్ క్వార్టర్స్ నుండీ ఏ.ఆర్ మరి యు స్పెషల్ పార్టీ సిబ్బందిని ఇక్కడి విధుల్లో ఉంచుతా మన్నారు. గూగూడులో 20 సిసిటీవీలు పని చేస్తున్నాయి. వీటిని అనుసంధానిస్తూ కమాండ్ కంట్రోల్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పబ్లిక్ అడ్రె స్సింగ్ సిస్టం ద్వారా ఎప్పటి కప్పుడు సూచనలు చేయడం మరియు అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా... భక్తులకు అసౌకర్యం కల్గకుండా ప్రత్యేక బృందాలు రంగంలో ఉంటాయ న్నారు. మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా 24/7 విధుల్లో ఉండేలా మహిళా సిబ్బందిని కేటాయించామన్నారు. పిక్ ప్యాకెటింగ్ , దొంగతనాలు, తదితర నేరాలు జరుగకుండా క్రైం పార్టీలను రంగంలోకి దింపుతామన్నారు. గ్రామ ప్రజలు, భక్తుల సహకారంతో ఈ బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పకడ్బంధీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా ఎస్పీ గారితో పాటు అనంతపురం రూరల్ డీఎస్పీ వెంకటేశులు, శింగనమల సి.ఐ కౌలుట్లయ్య, ఆలయ కమిటీ ఈ.ఓ శోభారాణి, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



గూగూడు గ్రామాన్ని సందర్శించిన జిల్లా ఎస్పీ

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, జూన్ 27, ప్రభాతవార్త :

పలు కారణాలతో బాధపడుతున్న బాధిత కుటుంబ సభ్యులను పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరామర్శించారు. మండల కేంద్రంలోని సాగునీటి సంఘం అధ్యక్షుడు బొద్దు జయన్న సోదరుడు సాంబశివ ఇటీవల ఆనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని శుక్రవారం మాజీ మంత్రి పరామర్శించి ఓదార్చారు. సాంబశివ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతుని కుమారుడు బొద్దు నాగరాజు, ఆమె తల్లి సరస్వతి పరామర్శించి, సాంబశివ మృతిపై ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదే విధంగా గౌరాపురంలో టిడిపి కార్యకర్త వెంకటరాముడు మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని కొంత మేర ఆర్థిక సాయం చేశారు. ఇదే గ్రామంలో కార్యకర్త సంజీవప్ప కోడలు మనెమ్మ శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి కొంత మేర ఆర్థిక సాయం చేసి అండగా ఉంటామన్నారు. అనంతరం టిడిపి నాయకుడు రమణారెడ్డి ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యుల యోగక్షేమాలు తెలుసుకున్నారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, జడ్పీటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, ఎంపీటిసి శ్రీనివాసులు, నాయకులు తుమ్మల మహబూబ్ బాష, పీట్ల సుధాకర్, మాజీ కో ఆప్షన్ నిజాం, బడిశం రామాంజినేయులు, డీలర్ సూరి, మండోజి ఆరీఫ్‌ఖాన్, బూదిలి సాంబశివారెడ్డి, బ్రహ్మానందరెడ్డి, రెడ్డెప్పరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, ముద్దలపల్లి శ్రీనివాసులు, షబ్బీర్, అబ్లు తదితరులు ఉన్నారు.



బొద్దు నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న పల్లె

# నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ ఉద్యోగ అవకాశం

నార్పల జూన్ 27, ప్రభాతవార్త

నార్పల మండల కేంద్రంలోని క్రాసింగ్ లో ఉన్న గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల నందు ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశామని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డేవిడ్ ఒక ప్రకటనలో శుక్రవారం తెలియజేశారు. ఈ సందర్భంగా డేవిడ్ మాట్లాడుతూ ఈ నైపుణ్యకేంద్రం నందు చదువు పూర్తి చేసి లేదా మధ్యలో చదువు ఆపివేసిన నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్యాలకు తగిన విధంగా కావలసిన అంశాల లో ఉచితంగా శిక్షణ ఇచ్చి వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ప్రభుత్వం ప్రధాన లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేశా ఉన్నారు. ఈ కేంద్రం నందు ఫిట్టర్ ఫ్రాబ్రికేషన్ ,వెల్డింగ్ టెక్నీషియన్ కోర్సులలో 3 నెలలు పాటు ఉచితంగా శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ ఇస్తామన్నారు. ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కల్పించబడుతుందన్నారు. ఈ ఉద్యోగాలకు పదవ తరగతి(ళీళీది) లేక ఆ పైన చదివిన వారు అర్హులు అని తెలియజేశారు. ఆసక్తి గల వారు జూలై రెండవ తేదీ తేదీ లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకి ఈ 90100 39901 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.



కళాశాల ప్రిన్సిపల్ డేవిడ్

# బోడాయిపల్లిలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

## - పరస్పరం వేటకొడవళ్లతో దాడి - 5 మందికి గాయాలు, ఇరువురి పరిస్థితి విషమం

## - వివాహేతర సంబంధమే కారణమని పోలీసుల అనుమానం

తాడిపత్రిటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి మండలం బోడాయిపల్లి గ్రామంలో అక్రమ సంబంధం వుందన్న అనుమానంతో ఇరుకుటుం బాల మధ్య శుక్రవారం ఘర్షణ జరిగింది. వ్యవసాయ పొలంలో పరస్ప రం వేటకొడవళ్లతో దాడి చేసుకున్నారు.



దాడిలో గాయపడిన వారు





ఈ దాడిలో ఐదుగురికి గాయాలయ్యారు. వారిని చికిత్స నిమిత్తం తాడిపత్రి ప్రభుత్వాసుపత్రికి తరలించగా వీరిలో ఇరువురి పరిస్థితి విషమంగా వుండటం తో అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బోడాయిపల్లి గ్రామానికి చెందిన కుళ్లాయప్ప, రంగనాథ్ వీరి ఇరువురి మధ్య ఘర్షణ చోటు చేసు కుంది. రంగనాథ్ భార్యతో కుల్లాయప్ప అక్రమ సంబంధం వున్నాడనే అనుమానంతో ఇరువురు గొడవకు తెగబడ్డారని పోలీసులు తెలిపారు.

ఈ ఘర్షణలో 11 మంది పాల్గొనగా ఐదు మందికి గాయాలు కాగా ఇరువురి పరిస్థితి విషమంగా వుండడంతో మెరుగైన చికిత్స కోసం అనంతపురంకు తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టనున్నట్లు సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు.

## మొహరం వేడుకలకు అనుమతి తప్పనిసరి - ఎస్ఐ

యల్లనూరు, జూన్ 27 ప్రభాతవార్త

మొహరం వేడుకలకు పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవా లని ఎస్ఐ రామాంజనేయరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గ్రామాల్లో మొహరం వేడుకలు నిర్వహి ంచుకోవాలనుకునే వారు ముందుగా పోలీసుల నుండి అనుమతి తీసుకోవా లన్నారు. అనుమతులు లేకుండా వేడుకలు నిర్వహించినా, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.



ఎస్ఐ రామాంజ నేయరెడ్డి

## 30న ఎమ్మెల్యే జె.సి ఆధ్వర్యంలో ఓరియెంటేషన్ కార్యక్రమం

తాడిపత్రిటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు, వ్యాపారవేత్తలు, రైతుల ఆర్థిక అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 30వతేదీ సోమవారం తాడిపత్రి మున్సిపల్ కార్యాలయంలో ఓరియెం టేష న్ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్ర మంలో డిఆర్‌డిఏ - సీడప్, సెంచూరియన్ యూనివర్సిటీ, ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ వారి సహకారంతో వివిధ రకాల బిజినెస్ అవకాశాలు, ఉత్పత్తుల తయారీ, శిక్షణ అవకాశాలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె,సి ప్రభాకర్‌రెడ్డి, డిఆర్‌డిఏ - సీడప్, సెంచూరియన్ యూనివర్సిటీ, ఏపి ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సిబ్బంది పాల్గొననున్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలియచేశారు.



ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

## శ్రీరాజరాజేశ్వరిదేవికి కుంకుమార్చనలు

తాడిపత్రిటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వున్న పురాతన శ్రీబుగ్గరామలింగే శ్వర స్వామి ఆలయంలో వెలసిన శ్రీరాజ రాజేశ్వరిదేవి అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు అమ్మవారిని వివిధ రకాల పుష్పహారా లతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు నందుస్వామి, రామకృష్ణశర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.



శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అలంకరించిన దృశ్యం



శ్రీబుగ్గరామలింగేశ్వరున్ని అలంకరించిన దృశ్యం

## ముగ్గురు మహిళా మట్కా నిర్వాహకులు అరెస్ట్ - 1.30 లక్షలు స్వాధీనం

తాడిపత్రిటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని బస్టాండ్ ముందు వున్న మున్సిపల్ ఫుట్‌పాత్‌పై మట్కా నిర్వహిస్తున్న ముగ్గురు మహిళా మట్కా నిర్వాహకులను అరెస్ట్ చేసినట్లు పట్టణ సిఐ సాయిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మట్కా నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు ఎస్ఐ గౌస్‌బాష, సిబ్బందితో కలిసి దాడులు జరిపి మట్కా నిర్వహిస్తున్న దూదేకుల కుళ్లాయమ్మ, దాస్తి సరస్వతి, బండారు జ్యోతిలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1,30,000 రూపాయలతో పాటు 7 మట్కా పట్టీలను స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపారు.

## ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షునిగా నరేష్‌కుమార్

పుట్లూరు, జూన్ 27 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి గుడి సమీపంలో శుక్రవారం ఏపి ఎంఆర్‌పిఎస్ మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా ఇన్‌చార్జ్ చిన్నసుబ్బారావు, జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ హాజరయ్యారు. ఇందు లో భాగంగా మండల కమిటీ అధ్యక్షునిగా బూసి నరేష్‌కుమార్‌ను సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్య క్షునిగా లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శిగా నరసింహులు, కార్యదర్శిగా మల్లికార్జున, ప్రచార కార్యదర్శిగా ఉమేష్, అధికార ప్రతినిధిగా దివన్‌కు మార్, కార్యవర్గ సభ్యులుగా పెద్దిరాజు, ప్రమోద్, నాగరాజులను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా నూతననంగా ఎన్నికైన మండల అధ్యక్షులు నరేష్ కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకం వుంచి నన్ను అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికి ధన్యవాదములు తెలియచేశారు. మండలంలో అందరికీ అందుబాటులో వుంటూ ఏదైనా సమస్య తలెత్తితే వారికి అండగా వుంటాన న్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు రామాంజనేయులు, ఎంఆర్‌పిఎస్ నాయకులు పెద్దిరాజులు, శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఏర్పాటైన ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ

## ఎంపి మిథున్‌రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసిన రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎంపి మిథున్‌రెడ్డితో పాటు సజ్జల రామకృష్ణారెడ్డిని టోల్ ప్లాజా సమీపంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారికి రమేష్‌రెడ్డి పుష్పగుచ్ఛాలు అందచేశారు.



సజ్జల రామకృష్ణారెడ్డికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న రమేష్‌రెడ్డి

## వైసిపి జిల్లా కార్యదర్శి ఆర్గనైజషనల్‌గా బుసగాని వెంకటరమణయాదవ్

పుట్లూరు, జూన్ 27 ప్రభాతవార్త

పుట్లూరు మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన బుసగాని వెంకటర మణయాదవ్‌ను వైసిపి జిల్లా కార్యదర్శి ఆర్గనైజషనల్‌గా ఎంపిక చేశా రు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ వైసిపిలో కష్టపడిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం వుంటుందన్నారు. తనను వైసిపి జిల్లా కార్యదర్శి ఆర్గనైజషనల్‌గా ఎంపిక చేయడం పట్ల మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి సాకే శైలజనాథ్, వైసిపి ఎన్.ఆర్.ఐ వింగ్ కో ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి, పుట్లూరు ఎంపిపి భూమిరెడ్డి రాఘవరెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, పార్టీ బలోపేతంలో యువజన విభాగం ఎంతో కీలకమని పేర్కొన్నారు. పార్టీ గెలుపు కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియచేశారు.



మాజీ సిఎం జగన్‌తో బుసగాని వెంకటరమణయాదవ్

## ఎడిసిఎ సీనియర్ మల్టీ డే టీం ఎంపిక

అనంతపురం, జూన్ 27 ప్రభాతవార్త బ్యూరో

జూన్ 28 నుండి జూలై 16, 2025 వరకు అనంతపురంలో జరగనున్న ఎడిసిఎ సీనియర్ మల్టీ డే టీం 2025-26కు ప్రాతినిధ్యం వహించడానికి టీంను తాత్కాలికంగా ఎంపిక చేశారు. మొత్తం ఐదు జట్లు ఈ టోర్నమెంట్‌లో పాల్గొంటున్నట్లు ప్రతి మ్యాచ్‌కు మూడు రోజుల పాటు రౌండ్ రాబిన్ మ్యాచ్‌లు జరుగుతాయని, అనంతపురం క్రికెట్ గ్రౌండ్ రాయలసీమ క్రికెట్ గ్రౌండ్ మ్యాచ్‌లను నిర్వహించడానికి సిద్ధమవుతున్నట్లు ఎడిసిఎ సెక్రెటరీ వి.భీమలింగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మ్యాచ్‌కు ఎంపికైన వారిలో బి.విజయ్‌కుమార్ (క్యాప్టెన్), ఎంకె.దత్తరెడ్డి(వైస్ కెప్టెన్), పి.గిరిధర్‌రెడ్డి, పి.అర్జున్ థెండుల్కర్, ఎం.రాజుకుల్లాయప్ప, టి.మహేంద్రరెడ్డి, రోహిత్ రోషన్, ఎం.దీపక్, జి.మల్లికార్జున, బి.సంతోష్, టి.ప్రదీప్‌రెడ్డి, వెంకట్ లోకేష్, ఎస్.ఎండి.కమిల్, ఎంకె లోహిత్ సాయి కిషోర్, ఎం.జై క్రిష్ణ, చైత్రవర్దన్ తదితరులు టీంలో ఉండగా స్టాండ్ బాయ్స్‌గా జి.సంపత్‌కుమార్, పి.వికాస్, కె.ప్రమోద్, డి.ఖాదర్‌వలిలు ఉన్నారు. మేనేజర్‌గా బిఆర్ ప్రసన్న ఉన్నారు.



టోర్నీకి సిద్ధం చేస్తున్న ప్లే గ్రౌండ్

## సిపిఐ పట్టణ కార్యదర్శిగా చిరంజీవియాదవ్

తాడిపత్రిటౌన్, జూన్ 27 ప్రభాతవార్త

సిపిఐ తాడిపత్రి పట్టణ కార్యదర్శిగా మూడవమారు చిరంజీవియాదవ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చిరంజీవియా దవ్ మాట్లాడుతూ ఈ నెల 22వతేదీన జరిగిన సిపిఐ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ, జిల్లా కార్యదర్శి జాఫర్, సహాయ కార్యదర్శులు పి.నారాయణ స్వామి, మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాజారెడ్డిలు తనను మూడవమారు పట్టణ కార్యదర్శిగా ఎన్నుకోవ డం జరిగిందన్నారు. తనపై వుంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా తాడిపత్రి ప్రాంతంలో ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తూ, సిపిఐ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానన్నారు. తన ఎంపికకు సహకరించిన అందరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




చిరంజీవియాదవ్

## పాఠశాలకు గంట వితరణ

ఓబుళదేవరచెరువు, జూన్ 27, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని జిలా ్ల పరిషత్ ఉన్నత పాఠశాలకు మండల కేంద్రానికి చెందిన నాయని అశ్వర్థనారాయణ, భాగ్యలక్ష్మి వేమారెడ్డిపల్లికి చెందిన మలక నరసింహారెడ్డి, రమణమ్మ దంపతులు శుక్రవారం విద్యుత్ గంట(ఎలక్ట్రికల్ బెల్)ను వితరణగా అందచేశారు. ఈ పాఠశాలలో తాము తమ పిల్లలు విద్యను నేర్చుకున్నామన్నారు. ఇప్పుడు తమ పిల్లలు ఉద్యోగం పొంది ఉన్నత స్థానాల్లో సిర్థపడ్డారన్నారు. ఇందుకు గుర్తుగా తమ వంతు ఉడతాభక్తిగా పాఠశాలకు విద్యుత్ గంటను బహుకరణ చేసినట్లు దాతలు పేర్కొన్నారు. పాఠశాలకు గంటను వితరణగా ఇచ్చిన దాతలకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, పిఈటీ గోపినాథ్, విద్యార్థులు అభినందనలు తెలియచేశారు.



ఎలక్ట్రికల్ బెల్

## అదనపు బాధ్యతలు చేపట్టిన ఎం.రాధిక

నల్లచెరువు జూన్ 27 ప్రభాత వార్త, మండల కేంద్రంలోని నల్లచెరువు ఐసిడిఎస్ ప్రాజెక్ట్. నందు 28 6 2025 శుక్రవారం అదనపు సిడిపిఓగా ఎం. రాధిక బాధ్యతలు చేపట్టారు. కదిరి ప్రాజెక్టు సిడిపిఓగా పనిచేస్తూ నల్లచెరువుకు రావడం జరిగిందని తెలిపారు ఉద్యోగరీత్యా సమిష్టిగా కృషితో ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్తామని అంగన్వాడి సేవలను ప్రజలకు నిరంతరం చేయడానికి కృషి చేస్తామని తెలిపారు.

## సీతారాముల గుడికి విరాళం

నల్లచెరువు జూన్ 27 ప్రభాతవార్త.

మండలంలోని గ్రామ ప్రజల సహ కారంతో నూతనంగా నిర్మించబడుతున్న సీతారాముల దేవస్థానం లకు మండలం తాసిల్దార్ రవికుమార్ 5016. దొడ్లపాలు డైరీ మేనేజర్ బైరెడ్డి 5016. మల్లికార్జునరావు 3016. దేవరి ్న టి పల్లికి చెందిన ఈశ్వర్ రెడ్డి డీజే 1016. సీతారాములు గుడి నిర్మాణ కొరకు అందజేశారు ఆలే కమిటీ సభ్యులు దాతలకు శాలలతో సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యు లు పడచూరి నగేష్ కుమార్. దశరథ రామానాయుడు. కేసీ వెంకట నారాయణ. ఎల్లప్ప. వేమయ్య. ఆంజనేయులు. లక్ష్మీపతి రవి.పాల్గొన్నారు.

## కొడుకు కనిపించడంలేదని ఫిర్యాదు

తనకల్లు, జూన్ 27 ప్రభాతవార్త

మండలంలోని గీతాలవారిపల్లి గ్రామానికి చెందిన ప్రవీణ్‌కుమార్ కనిపించడంలేదని అతని తండ్రి వెంకటరమణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. వివరాలు ఇలా వున్నాయి. ప్రవీణ్‌కుమార్ కొక్కంటి గ్రామానికి చెందిన ముక్కే సాబ్ అనే వ్యక్తి వద్ద 20 వేల రూపాయలను అధిక వడ్డీకి అప్పుగా తీసుకున్నాడు. గురువారం డబ్బు ఇవ్వాలని అడిగినప్పుడు ప్రవీణ్‌కుమార్ తన వద్ద డబ్బులేదని చెప్పడంతో ముక్కే సాబ్ అతని బండిని బలవంతంగా తీసుకెళ్లినట్టు ఆరోపణలు వున్నాయి. దీంతో మనస్థాపానికి గురైన ప్రవీణ్‌కుమార్ ఇంటికి తిరిగి రాకుండా ఎక్కడికో వెళ్లిపోయాడు. దీంతో ప్రవీణ్‌కుమార్ తండ్రి వెంకటరమణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని ప్రవీణ్‌కుమార్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ప్రవీణ్‌కుమార్ ఆచూకీ తెలిసిన వారు 9346917118కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలియచేశారు.



. ప్రవీణ్‌కుమార్ (ఫైల్‌ఫోటో)

# షార్ట్ సర్క్యూట్‌తో ఫర్టిలైజర్ దుకాణం దగ్ధం

- భారీగా ఎగిసి పడిన మంటలు - రూ.మూడు కోట్ల వరకు ఆస్తి నష్టం

- అర్ధరాత్రి సంభవించిన ప్రమాదం - బీట్ పోలీసుల అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం




పొగతో నల్లగా మారిన ఎరువుల దుకాణం, అగ్ని ప్రమాదంలో కాలిపోయిన పురుగుమందులు

**బత్తలపల్లి, జూన్ 27 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఖరీదు రోడ్డుకు ఉన్న మోహన్ రైడర్ ఎరువుల దుకాణంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పెను ప్రమాదం సంభవించింది. అర్ధరాత్రి సంభవించిన ఈ ఘటనలో పొగలు రావడంతో బీట్ పోలీసులు గుర్తించి ధర్మవరం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు మూడు కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు మోహన్ రెడ్డి వాపోయాడు. శుక్రవారం బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మోహన్ రెడ్డి అనే వ్యక్తి మండల కేంద్రంలో ఎరువుల దుకాణం నడుపుతున్నాడు. కదిరి రోడ్డు లోని యూనియన్ బ్యాంకు కింద ఎరువుల దుకాణం ఏర్పాటు చేసుకొని రోజూ రైతులకు ఎరువులు విక్రయించేవాడు. గురువారం సైతం దుకాణాన్ని తెరిచి ఎరువులు విక్రయించిన అనంతరం రాత్రి తాళం వేసి ఇంటికి వెళ్లిపోయాడు. అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో బీట్ పోలీసులు గమనించి అగ్నిమాపక సిబ్బందికి, ఎస్సై కు సమాచారం ఇచ్చారు. అగ్నిమాపక సిబ్బంది వచ్చి దుకాణం వెనకవైపు ఉన్న గోడను పగలగొట్టి ఎగిసిపడుతున్న మంటలను అదుపు చేశారు. దుకాణంలో ఎరువులు, న్యూట్రియన్స్, పురుగుమందులు, స్పేర్ పార్ట్శ్ పాటు బిల్ బుక్కులు, కంప్యూటర్ సామాగ్రి, ఫర్నిచర్ పెద్ద ఎత్తున ఉండడంతో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన మంటలు ఎగిసిపడ్డాయి. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేయడంతో దుకాణం పైన ఉన్న బ్యాంకుకు ఎటువంటి నష్టం వాటిల్ల లేదు. దుకాణంలోని వస్తువులు మొత్తం మంటల లో పడి కాలిపోయాయి. దీంతో రూ. మూడు కోట్ల వరకు ఆస్తి నష్టం జరిగిందని ఎరువుల దుకాణదారుడు మోహన్ రెడ్డి తెలిపారు. ఖరీఫ్ సీజన్ ఉండడంతో అధిక మొత్తంలో ఎరువులను దుకాణంలో ఉంచినట్లు బాధితుడు తెలిపారు. విషయం తెలుసుకున్న పలువురు రైతులు ప్రజాసంఘాల ప్రతినిధులు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని బాధితులతో వివరాలు కనుక్కొని, విచారం వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదం విషయమై బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ బాధితుడిని ఫోన్లో పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. గడచిన 30 సంవత్సరాలకు పైగా ప్రజలకు ఎరువులను అందిస్తున్న దుకాణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన కాలిపోవడంతో పలువురు రైతులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వమే తనను ఆదుకోవాలని బాధితులు అధికారులకు విన్నవించుకున్నాడు.

## విద్యుత్ ఏఈ పోస్టును భర్తీ చేయరా

**అగళి, జూన్ 27 ప్రభాతవార్త**

గత రెండేళ్లుగా మండలంలో విద్యుత్ ఏఈ పోస్టు ఖాళీగా ఉంది. ఆ మధ్య కాలంలో నాగరాజు అనే ఏఈకి పోస్టింగ్ ఇవ్వగా అతను దీర్ఘకాలిక సెలవుపై వెళ్లాడు. ప్రస్తుతం గోరంట్ల నుంచి బాలకృష్ణనాయక్ అనే ఏఈకి పోస్టింగ్ ఇవ్వగా వారు కూడా ఇక్కడ పని చేయడానికి ఆసక్తి చూపక, ఇంత వరకు జాయిన్ కాలేదు. రైతులుట్రాన్స్‌ఫార్మర్ల నూతన విద్యుత్ సర్వీసుల కోసం, మీటర్ల కోసం కార్యాలయానికి వస్తూ.. ఇబ్బందులు పడుతున్నారు. లైన్‌మెన్‌ల చేతిలో సర్వీసు ఇవ్వడం, కానీ ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడం కాని కుదరదు. ట్రాన్స్‌ఫార్మర్లను ట్రాన్స్‌కో ఏఈ డ్రా చేయాల్సి ఉంటుంది. రెండు ఏళ్లుగా విద్యుత్ ఏఈ పోస్టు లేకున్నా పట్టించకునే వారే లేరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని విద్యుత్ ఏఈ పోస్టును భర్తీ చేయాలని మండల రైతులు కోరుతున్నారు.

## రాగులను మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం




మాట్లాడుతున్న దృశ్యం

**అమరాపురం జూన్ 27 ప్రభాతవార్త**

మండలంలో రైతులు పండిన రాగులను ప్రభుత్వ ఆదేశాల మేరకు మద్దతు ధరతో కొనుగోలు చేస్తామని అమరాపురం ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం సీఈఓలు మంజునాథ్, గురుమూర్తిలు తెలిపారు. సహకార సంఘం కార్యాలయం నందు శుక్రవారం రైతులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఈవోమాట్లాడుతూ రైతులు పండిన రాగులను ప్రభుత్వమే సహకార సంఘం ద్వారా కొనుగోలు చేయడానికి కృషి చేస్తున్నట్లు వారుపేర్కొన్నారు. క్వింటాల్‌ధర4290 రూపాయలకు నిర్ణయించినట్లు వారు పేర్కొన్నారు. రైతులు తాము పండిన రాగులను మార్కెట్ కు తీసుకెళ్లకుండా సింగల్ విండో సొసైటీలో అమ్మకానికి కృషి చేయాలని వారు పేర్కొన్నారు. అదేవిధంగా రైతులకు తక్కువ వడ్డీకే రుణాలను అందజేస్తున్నట్లుపేర్కొన్నారు. అదేవిధంగా ఈసమావేశంనందు రైతులు తమ సమస్యలపై సొసైటీ అధికారుల ద్వారా పలు సూచనలను సలహాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది దేవరాజు, తిమ్మన్న, విశ్వనాథ్, అన్నయ్య, కంప్యూటర్ ఆపరేటర్ భారతి మరియు రైతులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితుడికి మంత్రి ఫోన్లో పరామర్శ

**ఆదుకుంటామని భరోసా ఇచ్చిన మంత్రి సత్య కుమార్ యాదవ్**

**బత్తలపల్లి, జూన్ 27 ప్రభాతవార్త**



ప్రమాద స్థలంలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న మంత్రి కార్యాలయ ఇన్చార్జ్ హరీష్ బాబు



ఎరువుల దుకాణంలో కాలిపోయిన వస్తువులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ బత్తలపల్లిలో జరిగిన భారీ అగ్నిప్రమాదంపై తక్షణంగా స్పందించారు. భారీగా నష్టపోయిన బాధితుడు మోహన్ రెడ్డిని ఫోన్లో పరామర్శించి ప్రభుత్వం తరఫున ఆదుకుం టామని భరోసా ఇచ్చారు. గురువా రం అర్ధరాత్రి మోహన్ ట్రేడర్స్ దుకాణంలో మంటలు చెలరేగడంతో భారీ ఆస్తినష్టం జరిగింది. అప్పటికే దుకాణాన్ని తాళం వేసి ఇంటికి వెళ్లిన దుకాణదారుడు మోహన్ రెడ్డికి పోలీసులు సంఘటనను వివరించారు. విషయం తెలుసుకున్న మంత్రి బాధితుడిని ఫోన్ ద్వారా పరామర్శించి, పూర్తి ధైర్యం చెప్పారు. అదేసమయంలోమంత్రినియోజకవర్గఇంచార్జి హరీష్‌బాబును సంఘటనస్థలానికి పంపించి పరిస్థితిని సమీక్షించారు. బాధితుడికి అన్ని విధాలుగా సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ బత్తలపల్లి మండలఅధ్యక్షుడు ఆకులేటి భాస్కర్, బీజేపీ సీనియర్‌నాయకులు వీరనారప్ప బీజేపీనాయకులు పాల్గొన్నారు.

## శివాలయానికి రూ.50వేలు విరాళం...!

**ధర్మవరం, జూన్ 27(ప్రభాతవార్త)**

పట్టణానికి చెందిన న్యాయవాది రామకృష్ణారెడ్డి,అనూరాధ దంపతులు స్థానిక షిర్డీసాయిబాబా ఆలయ ఆవరణంలో నూతనంగా నిర్మించిన శివాలయానికి రూ.50వేలు విరాళాన్ని అందజేశారు. శుక్రవారం షిర్డీసాయిబాబా సేవాసమితి అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి లింగమయ్య, ఉప కార్యదర్శి రామలింగయ్య, ఉప కార్యదర్శినాయుడు, కోశాధికారి సూర్యనారాయణ, డైరెక్టర్ సూర్యప్రకాశ్లను కలిసి ఈ విరాళాన్ని న్యాయవాది దంపతులు అందజేశారు. అనంతరం షిర్డీసాయిబాబాకు ప్రత్యేక పూజలు చేయించారు.

## తెదేపా మండల కన్వీనర్‌గా లక్ష్మీనరసప్ప

**ఘనంగా సన్మానించిన షబ్బీర్**

**గుడిబండ జూన్ 27 ప్రభాతవార్త**



లక్ష్మీనరసప్పను సన్మానిస్తున్న దృశ్యం

గుడిబండ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా కెకె పాళ్యం గ్రామానికి చెందిన లక్ష్మీనరసప్ప నియమితులయ్యారు. ఈయన గతంలో క్లస్టర్ ఇంచార్జ్‌గా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి విశేష సేవలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి రావడానికి కారణమైన ఎంఎల్ఏ ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అలాగే తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి ఎల్లప్పుడూ తనవంతు కృషిచేస్తానని అన్నారు. అదే విధంగా మండల ప్రధాన కార్యదర్శిగా శ్రీనాథ్‌మూర్తి, క్లస్టర్ ఇంచార్జ్‌లుగా భీమరాజు, బాలేపల్లిరాజు నియమితులయ్యారు. ఈ క్రమంలో మండల మైనారిటీ అధ్యక్షుడు షబ్బీర్ తన అనుచరులతో కలిసి నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్పను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, గొల్లపల్లి తిప్పేస్వామి, జయన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వారాహి దేవిగా దర్శనమిచ్చిన దుర్గాభవాని అమ్మవారు

**-ఆషాడ మాసం తొలి శుక్రవారం కావడంతో ప్రత్యేక పూజలు**

**ఉరవకొండ, జూన్ 27 ప్రభాతవార్త**



పట్టణంలో వెలిసిన దుర్గాభవాని అమ్మవారు వారాహి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. స్వస్తిశ్రీ విశ్వావసునామ సంవత్సరం ఆషాడ శుక్రవారం కావడంతో పట్టణానికి చెందిన మహేశ్వరి ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ సునంధ ఉదయం అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకాల అనంతరం వారాహిదేవిగా ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేయించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారి దివ్య మంగళ రూపాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించగా తీర్థ ప్రసాదాలు అందించారు.

## పంచాయతీ కార్యదర్శుల మూకుమ్మడి సెలవు

**గుడిబండ జూన్ 27 ప్రభాతవార్త**



ఎంపిడిఓ కు వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

మండలంలోని పంచాయతీ కార్యదర్శులందరూ శనివారం మూకుమ్మడి గా సెలవు పెడుతున్నట్లు పంచాయతీ కార్యదర్శులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలపై శనివారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసేందుకు వెళుతున్నామని కావున మండలంలోని పంచాయతీ కార్యదర్శులు అందరూ శనివారం విధులకు హాజరు కావడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా శనివారం సెలవు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీవో కేశవరెడ్డికి వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

## రాజీ కేసుల పరిష్కారానికి కృషి చేయాలి

**గుత్తి, జూన్ 27 ప్రభాతవార్త**

జూలై 5న జరుగు జాతీయస్థాయి లోక్అదాలత్ విజయవంతం చేయాలని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథచారి పేర్కొన్నారు. స్థానిక జిల్లా అదనపు జడ్జి కోర్టు హాల్‌లో శుక్రవారం గుత్తి సీనియర్ సివిల్ జడ్జి కాశీవిశ్వనాథచారి ఆధ్వర్యంలో అధికారులు, న్యాయవాదులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయాధికారి మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల మేరకు రాజీ కాబడిన కేసులు పెద్ద మొత్తంలో పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.డి రత్నం, ఏజిపి ఫక్రుబాషా, సీనియర్ న్యాయవాదులు జెడ్.సతీష్, ఏ.రామ్మోహన్‌రెడ్డి, గుత్తి, పామిడి, పెద్దవడుగూరు సిఐ, ఎస్ఐలు, కోర్టు కానిస్టేబుల్, టైపిస్ట్ ఎస్.సాదిక్‌వలి, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



జడ్జి మాట్లాడుతున్న దృశ్యం

## ఈవీఎంల గోడౌన్లను పరిశీలించిన జిల్లాకలెక్టర్ టీఎస్ చేతన్...!



ఈవీఎంల గోడౌన్లను పరిశీలిస్తున్న కలెక్టర్

**ధర్మవరం, జూన్ 27(ప్రభాతవార్త)**

ధర్మవరం మార్కెట్ యార్డ్‌లో ఉన్న ఈవీఎం గోడౌన్లను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్ ఎస్ చేతన్ శుక్రవారం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను తనిఖీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మహేశ్, తహసీల్దార్ సురేష్ బాబు, టీడీపీనాయకులు ఆదినారాయణ, ఫక్రుద్దీన్, బీజేపీ నాయకులు సాకే ఓబుళేశు, వైసీపీ నాయకులు సాయికుమార్‌ర్, కాంగ్రెస్ నాయకులు కరీం పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలి...!

**ధర్మవరం,జూన్ 27, (ప్రభాతవార్త)**

మున్సిపల్ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ 29500 నాన్ టెక్నికల్ 24500 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజనీరింగ్ వర్క్స్ యూనియన్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అద్ర మహేష్ బాబు ,ధర్మవరం మున్సిపల్ ఇంజనీరింగ్ వర్క్స్ యూనియన్ అధ్యక్షులు దాసరి సురేష్ ఉప అధ్యక్షుడు వై సాయి గణేష్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏపీ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ సార్ గిరికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఇంజనీరింగ్ విభాగం కార్మికులకు పని తగ్గ వేతనం ఇవ్వాలని అన్నారు. . లేనిపక్షంలో ఏ క్షణమైన సమ్మె చేపట్టేందుకు సిద్ధమని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పి.చౌడప్ప కార్యవర్గ సభ్యులు బి.రామ్మోహన్ పరమేశ్వరప్ప శ్రీరాములు జంగం నాగరాజు తొండమల అంజి తాతయ్య తదితరులు పాల్గొన్నారు .

## బాధితుడికి ఆర్థిక సహాయం

**కొత్తచెరువు, జూన్ 27, ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన కొత్తచెరువులోని బీసీ కాలనీ లో నివాసం ఉంటున్న మున్వర్ భాష కుటుంబానికి ముస్లిం నాయకులు ఆర్థిక సహాయం అందించారు. కార్పెంటర్ పనితో జీవనం సాగిస్తున్న మున్వర్ భాష తల్లికి పక్షవాతంతో కాళ్ల చేతులు పడిపోగా పనిచేసుకోలేని స్థితిలో ఉన్నారు. అలాగ మున్వర్ భాషకు కూడా కంటి ఆపరేషన్ కావడంతో ఉపాధి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో తమ వంతు సహాయంగా ముస్లిం నాయకులు వారికుటుంబానికి 15వేలరూపాయల ఆర్థికసహాయం అందించారు. ఈకార్యక్రమంలో ముస్లింమతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వంద లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం నాటు సారా స్వాధీనం



బెల్లపుఊటను ధ్వంసం చేస్తున్న దృశ్యం

**గుత్తి, జూన్ 27 ప్రభాతవార్త**

గుత్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో శుక్రవారం విస్తృతంగా దాడులు నిర్వహించినట్లు సిఐ ఉమాదేవి తెలిపారు. నవోదయం-2.0 కార్యక్రమం మేరకు నాటు సారా రహిత సమాజాన్ని ఏర్పాటు చేసేందుకై ఈ దాడులను చేపట్టామన్నారు. ఈ సందర్భంగా 100 లీటర్ల మేర బెల్లపు ఊట ధ్వంసం చేసి, సుంకినాయక్ అనే వ్యక్తి వద్ద 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీని ఫాసిస్ట్ వ్యతిరేక దినంగా పాటించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న బి.సురేష్

**గుంతకల్లు, జూన్ 27 ప్రభాతవార్త**

అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ 1975లో ప్రకటించిన ఎమర్జెన్సీని ఫాసిస్ట్ దినంగా పాటించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమర్జెన్సీకి 50 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఫాసిస్టు వ్యతిరేక దినంగా పాటించాలని సదస్సు నిర్వహించారు. ఆ పార్టీ డివిజన్ కమిటీ సభ్యులు రఘునాథరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి సురేష్ మాట్లాడుతూ అధికారాన్ని కోల్పోతానని అసాధారణ పద్ధతిలో 1975 జూన్ 25న ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ ప్రకటించిందని పేర్కొన్నారు. 170 మంది పార్లమెంటు, రాజ్యసభ సభ్యులను రెండు లక్షల మంది ప్రతిపక్ష పార్టీ నాయకులను రాత్రికి రాత్రే జైల్లో నిర్బంధించడం జరిగిందని గుర్తు చేశారు. కమ్యూనిస్టు, విప్లవకారులను కూడా అనేక మందిని బూటకపు ఎన్‌కౌంటర్లతో హత్య చేయడం జరిగిందని ఆరోపించారు. ప్రస్తుతం నరేంద్రమోడి పాలనలో కూడా ఇందిరాగాంధీ ఎమర్జెన్సీకి మించి పత్రిక, భావ ప్రకటన స్వేచ్ఛ, పౌర హక్కుల మీద అణిచివేతను కొనసాగిస్తున్నారని విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే ఆందోళన కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్, సత్తార్, రామాంజనేయులు, రామదాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పై దాడి ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు

**వజ్రకరూరు జూన్ 27 ప్రభాతవార్త**

మండలంలోని రూపా నాయక్ తండా (వెంకటంపల్లి పెద్దతండా) గ్రామానికి చెందిన మహిళపై ఇద్దరు వ్యక్తులు దాడి చేయడంతో ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగ స్వామి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు ..... లక్ష్మీబాయి అనే మహిళ పొలంలోకి వెళ్లకుండా అడ్డగించి గ్రామానికి చెందిన గోపి నాయక్, హేమ్లా నాయక్ లు ఆమెపైదాడి చేశారు. బాధితురాలు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వైభవంగా ప్రారంభమైన మొహర్రం పండుగ వేడుకలు

**-పలు చోట్ల కొలువుదీరిన పీర్ల దేవుళ్ళు**



4వ వార్డులోని ప్రసిద్ధ పెద్దలాలుస్వామి పీర్ల అగ్నిగుండంవద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూలై 27 ప్రభాతవార్త**



పెద్ద లాలుస్వామి పీర్ల తొలి దర్శనం

హిందూ ముస్లీంలు సమైఖ్యంగా జరుపుకునే మొహర్రం (పీర్ల పండుగ) వేడుకలు ఉరవకొండ ప్రాంతంలో అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. యుద్ధంలో మృతిచెందిన (షహీద్) అమరవీరులకు గుర్తుగా నిర్వహించే మొహర్రం పండుగ వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి చంద్రుడు కనిపించడంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. పట్టణంలోని 4వ వార్డులోగల ప్రసిద్ధ పెద్ద లాలుస్వామి పీర్ల చావిడి, అగ్నిగుండ ఒవద్ద ప్రత్యేక ప్రార్థనల అనంతరం పెట్టెలో భద్రపర్చిన పెద్ద లాలుస్వామి పీర్లను బయటకు తీయగా భక్తులు స్వామివారి తొలి దర్శనంతో మంత్రముగ్ధులయ్యారు. కొన్ని పీర్ల చావిళ్లలో గురువారం రాత్రే పీర్లను కొలువుదీర్చగా ప్రధానమైన పీర్ల చావిళ్లలో సోమవారం 4వ రోజు కొలువుదీర్చనున్నారు. జూలై 5,6 తేదీల్లో పెద్ద సరిగెత్తు జరుగనుండగా 7,8 తేదీల్లో అగ్నిగుండ ప్రవేశాలు, జలధి కార్యక్రమాలు జరుగనున్నాయి. పెద్ద సరిగెత్తు రోజు పీర్లచావిళ్లవద్ద అగ్నిగుండాలు ఏర్పాటు కానుండగా జన సందోహం కనిపించనుంది. అదేరోజు రాత్రి పీర్లను ఎత్తి ఊరేగింపులు నిర్వహించి మరుసటి రోజు తెల్లవారుజామున పీర్ల చావిళ్ల ముందు ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశం జరుగనుంది. సాయంత్రం పీర్లన్నింటికి జలధి కార్యక్రమం నిర్వహించి పీర్లను శుభ్రంచేసి అల్‌బిదాయ్ అనేపాట పాడుకుంటూ వస్త్రాలు, ఆభరణాలను పెట్టెలో భద్రపర్చనున్నారు. మరుసటిరోజు జియారత్ కార్యక్రమంతో మొహర్రం వేడుకలు ముగుస్తాయి. పెద్ద పీర్లపండగ అనంతరం చిన్న పీర్ల పండగ ప్రారంభం కానుంది.

## పకడ్బందీగా ఇంటి వద్దకే రేషన్ పంపిణీ

**-కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్**



వృద్ధులకు ఇంటివద్దకే రేషన్ పంపిణీ చేస్తున్న నియోజకవర్గ ప్రత్యేక అధికారి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్, తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్ తదితరులు

**ఉరవకొండ, జూన్ 27 ప్రభాతవార్త**

65 సంవత్సరాలు వయసు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన రేషన్‌కార్డు లబ్దిదారులకు ఇంటి వద్దకే రేషన్ పంపిణీను పకడ్బందీగా చేపడుతున్నామని నియోజకవర్గ ప్రత్యేక అధికారి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ అన్నారు. పట్టణంలోని 8వ వార్డు నెహ్రూ నగర్ కాలనీలో శుక్రవారం మధ్యాన్నం ఇంటివద్దకే రేషన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీసీ డి.తిప్పేనాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయం మేరకు కలెక్టర్ ఆదేశాలతో ప్రతినెల 26వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఇంటివద్దకే రేషన్ పంపిణీ కొనసాగుతుందన్నారు. మండలంలో 65 సంవత్సరాలు వయసు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు, మంచానికే పరిమితమైన రేషన్‌కార్డు లబ్దిదారులు 3,104 మంది ఉన్నట్లు గుర్తించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, సర్వేయర్ రత్నాకర్‌బాబు, ఆర్ఐ టి.రామకృష్ణ, మేజర్ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు కాలనీలో విద్యుత్ తీగలను మార్చండి

**గుంతకల్లు, జూన్ 27 ప్రభాతవార్త**




ఏడిఇ నాగేంద్రకు వినతిపత్రం అందచేస్తున్న కాలనీవాసులు

పట్టణంలోని సిఐటియు కాలనీలో తెగిపడిపోతున్న విద్యుత్ తీగలను మార్చాలని ఆ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఏడిఇ నాగేంద్రకు వినతిపత్రం అందచేశారు. అనంతరం సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి మారుతిప్రసాద్ మాట్లాడుతూ కాలనీ ఏర్పడి దాదాపు 25 ఏళ్లు అయిందని, అక్కడ ఏర్పాటు చేసిన విద్యుత్‌వైర్లు నిరంతరం తెగి కిందపడిపోతున్నాయని, దీనివల్ల ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని కాలనీ వాసులు భయాందోళనకు గురవుతున్నారన్నారు. అలాగే కిందకు వేలాడుతున్న తీగల స్థానంలో నూతన విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు చంద్రశేఖర్, అబ్దుల్లా, కాలనీ కమిటీ నాయకులు రామయ్య, రవి, షబ్బీర్, నాగరాజు పాల్గొన్నారు.

## నేడు సామూహిక సెలవు పై పంచాయతీ కార్యదర్శులు సీనియర్ అసిస్టెంట్ రంగమన్నార్ కు వినతి

**కనగానపల్లి జూన్ 27 ప్రభాతవార్త**

నేడు శనివారం పంచాయతీ కార్యదర్శిల సమస్యలపై సామూహిక సెలవు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రంగ మన్నార్ కు శనివారం పంచాయతీ కార్యదర్శులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఆరు గంటలకే పంచాయతీలో విధులు నిర్వహించాలని ఆదేశాలు చేశారని అలా చేయడం తమకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు జయచంద్ర, మనోహర్, హరి, మోహన్, జెన్నే అశోక్, బాబు తదితరులు పాల్గొన్నారు.



సీనియర్ అసిస్టెంట్ రంగమన్నార్ కు వినతి పత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు

## ప్రారంభమైన మొహరం వేడుకలు



గత ఏడాది మొహర్రం ఉత్సవాలలో బత్తలపల్లిలో బేటికి తరలివచ్చిన వివిధ గ్రామాల పీర్లు(ఫైల్)

**బత్తలపల్లి, జూన్ 27 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన బత్తలపల్లిలో ఖాసీంస్వామి (మొహర్రం) ఉత్సవాలను గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నుంచి ప్రారంభమయ్యాయి. గ్రామ పెద్దల సమక్షంలో పీర్లను భద్రపరిచే పెట్టేను కిందకు దించి ముజావర్లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గుండం తీసి వేడుకలకు అంకురార్పన చేశారు. ఈ వేడుకలు పది రోజులు పాటు వైభవంగా జరుగుతాయి. అనంతపురం ఉమ్మడి జిల్లాలో గూగూడు తర్వాత అంతటి స్థాయిలో బత్తలపల్లిలో మొహర్రం వేడుకలను జరుపుకుంటారు. మండలంలోని పలు గ్రామాల్లో ఈ వేడుకలను నిర్వహించేందుకు సన్నద్ధమవుతున్నారు. మొహర్రం వేడుకలు ప్రారంభంకావడంతో చిన్నారుల్లో ఆనందానికి అవధులు లేవు. ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని తహసీల్దార్ స్వర్ణలత, ఎస్ఐ సోమశేఖర్ గ్రామ పెద్దలకు సూచించారు. పది రోజుల ఉత్సవాలు ఇలా. రెండవ గూగూడుగా అభివర్ణించే బత్తలపల్లి ఖాసీం స్వామి (మొహరం) ఉత్సవాలు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. పది రోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాల వివరాలను ముజావర్లు శుక్రవారం వివరించారు. 27వ తేదీ గుద్దులు వేసి వేడుకలకు అంకురార్పణ చేశారు. 28వ తేదీ రాత్రికి పీర్లను అలంకరించి వేదిక మీద ఆశీనులు చేస్తారు. ఆ రోజు నుండి జూలై 01వ తేదీ వరకు నిత్యపూజ నివేదిన వుంటుంది. 2వ తేదీ ఐదద సరిగెత్తు. అదే రోజు ముస్లింలు పక్కీర్లు అవుతారు. 3వ తేదీ నిత్యపూజ నివేదన, 4వ తేదీ చిన్నసరిగెత్తు (పానకాలు) నిర్వహిస్తారు. అదే రోజు రాత్రికి హిందువులు. పక్కీరుబాబాలుగా దీక్ష చేపడతారు. 5వ తేదీ ఉదయం గ్రామోత్సవం అనంతరం పీర్లు గంటాపురం.. వేల్పుముడుగు, పోట్లమర్రి గ్రామాలకు వెళ్లి గ్రామాలలో నిలిపిన పీర్ల చావిడి వద్ద పీర్లు పూజలందుకుంటాయి. ఈ విదంగా పీర్లు అన్ని గ్రామాలను సందర్శించి అక్కడి పీర్లను జలది రోజు భేరిలకు ఆహ్వానిస్తాయి. 6వ తేదీ పెద్ద సరిగెత్తు (పెద్దపానకాలు) అత్యంత వేడుకతో నిర్వహిస్తారు. ఆ రోజు పీర్లను వివిధ రకాలుగా అలంకరించి మొక్కుబడులను చెల్లిస్తారు. అదే రాత్రంతా అగ్నిగుండం పెద్ద ఎత్తున రగిలించి అలావ్ (కదం) తొక్కుతారు. ఈ దశ్యం చూడముచ్చటగా వుంటుంది. 7వ. తేదీ ఉదయం పీర్లు గ్రామోత్సవంలో భాగంగా బత్తలపల్లి కూడలికి వస్తాయి. అదే సమయంలో పరిసర గ్రామాల పీర్లు కూడా కూడలికి వచ్చి అలింగనంతో శుభాకాంక్షలు తెలుపుకుంటాయి. ఈ సమయం కోసం వేచివుండే భక్తులు బెల్లం. పూలు, కొబ్బరి, పండ్లు స్వామివారి మీదకు జయజయధ్వనులతో విసురుతారు. ఈ భేరిలో అన్ని గ్రామాలు స్నేహపూర్వకంగా వుండటానికి సంకేతమని ప్రజలు భావిస్తారు. ఈ భేరిలలో మండలంలోని ప్రజలు విశేషంగా పాల్గొంటారు. భేటీల అనంతరం అదే రోజు సాయంత్రం పీర్లతోపాటు ప్రజలు అగ్నిగుండ ప్రవేశం చేసి జలదికి పోతాయి. ఉత్సవాలకు చివరి రోజైన రెండు రోజుల అనంతరం అనగా 9న జార్తల్( దినాలు) చేస్తారు. గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ముజావర్లు గుండం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి వేడుకలను ప్రారంభించనున్నారు. మొహరం ఉత్సవాలపైన దర్మవరం డీఎస్పీ హేమంత్ కుమార్, ధర్మవరంరూరల్ సీఐ ప్రభాకర్ బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ ప్రత్యేక దృష్టి సారించారు. ఉత్సవాలను ఐక్యంగా ప్రశాంతంగా జరుపుకోవాలని మండల ప్రజలకు సూచించారు.

## మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌కు ఘన సన్మానం

**బత్తలపల్లి, జూన్ 27 ప్రభాతవార్త**



మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అయ్యప్పను సన్మానిస్తున్న మండల పరిషత్ అధికారులు

ఇటీవల ధర్మవరం మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ముల్లగూర్ అయ్యప్పకు ఎంపీడీవో కార్యాలయం అధికారులు ఘన సన్మానం చేశారు. శుక్రవారంబత్తలపల్లి మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ధర్మవరం మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ గా కూటమి ప్రభుత్వం తరఫున ఎన్నికై ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన అయ్యప్పకు మర్యాద పూర్వకంగా మండల ప్రజా పరిషత్తు కార్యాలయం తరఫున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నరసింహనాయుడు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అయ్యప్ప తన పదవీకాలంలో ప్రజలకు సరైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలన అధికారి జి.శ్రీనివాసులు, ఉప మండల పరిషత్తు అభివృద్ధి అధికారి పి.క్రిష్ణప్ప, కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయిస్తున్న అంగన్వాడీ వర్కర్లు

**బత్తలపల్లి, జూన్ 27 ప్రభాతవార్త**

అంగన్వాడి కేంద్రాలలో మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాలు అంగన్వాడీ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల కేంద్రంలోని 2,3,4 అంగన్వాడీ కేంద్రములలో శుక్రవారం సూపర్ వైజర్ చంద్రమ్మ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలు నిండిన పిల్లలకు ప్రీస్కూల్ సంసిద్ధత, అక్షరాభ్యాస కార్యక్రమము నిర్వహించారు. సామూహిక అక్షరాబ్యాస కార్యక్రమము2, 3, 4 అంగనవాడి కేంద్రాలలో నిర్వహించామన్నారు. పిల్లలను ఖచ్చితంగా అంగనావాడి కేంద్రమునకు పంపించాలని తెలిపినారు. అంగన్వాడీ కేంద్రము నందు ఆటపాటల విద్యతో పాటు పిల్లలకు మంచి పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. పిల్లలలో సమగ్ర అభివృద్ధి జరగాలంటే 36 సంవత్సరాలు కీలక దశ అన్నారు. ఉచితంగా పిల్లలకు శి1, శి విద్యను అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమములో తల్లులు, మరియు పిల్లలు అంగన్ వాడి కార్యకర్తలు హాజరు అయినారు.

## ఖాసిం స్వామి తొలి దర్శనం

### పులకించిన బత్తలపల్లి భక్తులు

**బత్తలపల్లి, జూన్ 27 ప్రభాతవార్త**

బత్తలపల్లి కాసిం స్వామి ప్రథమ దర్శనం శుక్రవారం రాత్రి కల్పించారు. శుక్రవారం రాత్రి ఖాశీంస్వామి ఉత్సవాలను ప్రారంభించారు. ముందుగా పీర్లను భద్రపరిచిన పెట్టెను గ్రామ పెద్దల సమక్షంలో కిందకు దించారు. ముజావర్లు మహబూబ్ బాషా. బాశీంపీరా, పక్రుద్దీన్, భాశీంవలి ఫాతిహా నిర్వహించారు. ఆనంతరం ముజావర్లు కాశీంస్వామిని భక్తులకు ప్రథమ దర్శనం కల్పించారు. ఉత్సవాలలో భాగంగా శనివారం స్వామి వారిని నిలుపుతారన్నారు. 1వ తేదీ వరకు నిత్యపూజ నివేదన. ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. బత్తలపల్లి సీఐ ప్రభాకర్ ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలి

### రెవెన్యూ అధికారులకు సూచించిన ఆర్డీవో మహేష్

**బత్తలపల్లి, జూన్ 27 ప్రభాతవార్త**



రెవెన్యూ అధికారులతో మాట్లాడుతున్న ఆర్డిఓ మహేష్

రెవెన్యూ కార్యాలయంలో పనిచేసే ప్రతి అధికారి ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించి పెండింగ్ సమస్యలు లేకుండా చూడాలని రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ సూచించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి మహేష్ తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయపు పనితీరును సమీక్షించి, కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న రెవిన్యూ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన బాధ్యతగా అధికారులందరూ సమన్వయంతో, వేగంగా స్పందించే విధంగా పని చేయాలన్నారు. కార్యాలయ నిర్వహణలో ఎలాంటి ఆలస్యం లేకుండా, పారదర్శకతతో ప్రజలకు సేవలందించాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని స్పష్టం చేశారు. రెవిన్యూ రిజిస్టర్లు పెండింగ్ సర్వీసెస్, పెండింగ్ అర్జీలను ను పరిశీలించి వాటిని వెంటేనే పరిష్కరించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణలత, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్, మండల సర్వేయర్, వి ఆర్ ఓ లు,విలేజ్ సర్వేయర్స్,ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి శ్రామికులకు 14 రోజుల్లోపే వేతనాలు చెల్లించాలి

### -వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి -మోపిడివద్ద ఉపాధి హామీ పనులు పరిశీలించి శ్రామికుల సమస్యలపై ఆరా



ఉపాధి శ్రామికులతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి

**ఉరవకొండ, జూన్ 27 ప్రభాతవార్త**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం శ్రామికులకు చేసిన పనికి 14 రోజుల్లోపే వేతనాలు చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మండల పరిధిలోని మోపిడి గ్రామంవద్ద జరుగుతున్న ఉపాధిహామీ పని ప్రదేశంలో శ్రామికులతో సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎం.కృష్ణమూర్తి మాట్లాడుతూ మోపిడి గ్రామానికి చెందిన ఉపాధి శ్రామికులకు 7 నుంచి 8 వారాల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలన్నారు. మోహర్రం పండుగ వేడుకలు ప్రారంభంకాగా శ్రామికులు చేసిన పనికి వేతనం అందక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. పనులు చేసిన ఉపాధి శ్రామికులకు పే స్లిప్పులు, పనిముట్లు ఇస్తూ పని ప్రదేశంలో సౌకర్యాలు మెరుగుపర్చి మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధిహామీ మేట్లకు టేపు, అదనపు పారితోషికం అందించాలని, పనుల ప్రదేశంలో మస్టర్ అందుబాటులో ఉంచి అక్కడే హాజరు వేయాలన్నారు. వారం వారం కొలతలు తీసుకొని వెంటనే అప్‌డేట్ చేయాని 14 రోజులలోపు వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారిగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మురళి, నాయకులు సిద్దప్ప, వీరాంజినేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ పీజీసెట్-2025 ప్రవేశ పరీక్షలో బెల్డోన సింధుకు మొదటి ర్యాంకు

### -తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జరిగిన ప్రవేశ పరీక్ష



బెల్డోన సింధు

**ఉరవకొండ, జూన్ 27 ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (తిరుపతి) ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీ పీజీసెట్-2025 ప్రవేశ పరీక్ష జువాలజీలో ఉరవకొండ పట్టణానికి చెందిన చేనేత కుటుంబానికి చెందిన బెల్డోన సింధు 79 మార్కులతో రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించింది. చేనేత వృత్తి ద్వారా జీవనం సాగిస్తున్న బెల్డోన రామాంజినేయులు, జ్యోతి దంపతుల కుమార్తె అయిన బెల్డోన సింధు ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి ర్యాంకు సాధించి అందరి ప్రశంసలు అందుకొంటోంది.

## ఆధునిక సాంకేతికతతో వ్యవసాయాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### -వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ



బాధ్యతలు చేపట్టిన ఎస్.సత్యనారాయణ

**ఉరవకొండ, జూన్ 27 ప్రభాతవార్త**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తక్కువ పెట్టుబడితో వ్యవసాయంచేసి రైతులు ఎక్కువ దిగుబడి సాధించి అభివృద్ధి చెందడానికి చేపట్టాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ అన్నారు. ఇక్కడ ఏడీఏగా పనిచేస్తున్న పద్మజ రాయదుర్గంకు బదిలీకాగా ఆమె స్థానంలో కదిరి ఏడీఏగా పనిచేస్తున్న ఆయన్ను నియమించగా శుక్రవారం ఉరవకొండలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్.సత్యనారాయణ విలేఖరులతో మాట్లాడుతూ రైతులు అందుబాటులోవున్న నీటి వనరులను వినియోగించి అందుకు అనుగుణంగా పంటలు సాగు చేసేలా చూస్తామన్నారు. ముఖ్యంగా విలువ ఆధారిత పంటలను సాగు చేయడం, ఉత్పత్తి చేసిన పంటలకు డిజిటల్ మార్కెటింగ్ ద్వారా రెట్టింపు ఆదాయాని న సంపాదించుకోవడంపై అవగాహన కల్పిస్తామన్నారు. రైతులు ఆర్గానిక్, కెమికల్ పద్ధతుల్లో వ్యవసాయంపై దృష్టి పెట్టడం జరుగుతుందని వివరించారు.

## ఘర్షణలకు తావు లేకుండా మొహర్రంను ప్రశాంతంగా జరుపుకోండి

### -రాచెర్ల గ్రామంలో ప్రజలకు సూచించిన ఎస్ఐ పి.జనార్ధననాయుడు



రాచెర్ల గ్రామంలో ప్రజలకు సూచనలు ఇస్తున్న ఎస్ఐ పి.జనార్ధననాయుడు

**ఉరవకొండ, జూన్ 27 ప్రభాతవార్త**

ఘర్షణలకు తావులేకుండా మోహర్రంపండుగను సంతోషంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్ఐ పి.జనార్ధననాయుడు సూచించారు. శుక్రవారం ఆయన సిబ్బందితోపాటు మండల పరిధిలోని రాచెర్ల గ్రామంలో పర్యటించి ప్రజలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ పి.జనార్ధననాయుడు మాట్లాడుతూ ఎవరైనా ఉద్దేశపూర్వకంగా గొడవలకు దిగితే కఠినచర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పీర్ల ఊరేగింపులు, అగ్నిగుండ ప్రవేశాలను జాగ్రత్తగా నిర్వహించుకోవాలని సూచించారు.

## సజావుగా ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడ్డ వాహనాల వేలం

### - 4 ద్విచక్రవాహనాలు రూ.60,500కు విక్రయం

**ఉరవకొండ, జూన్ 27 ప్రభాతవార్త**



వాహనాల వేలం వేస్తున్న దృశ్యం

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఉరవకొండ స్టేషన్ పరిధిలో వివిధ ఎక్సైజ్ కేసుల్లో జప్తు కాబడిన వాహనాల వేలం శుక్రవారం పట్టణంలోని ఎక్సైజ్ స్టేషన్ వద్ద సజావుగా కొనసాగింది. డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వేలంలో వేలాని కుంచిన 11 వాహనాల్లో కేవలం 4 ద్విచక్రవాహనాలు మాత్రమే 60,500 రూపాయలకు విక్రయించబడగా కొనగోలుదాదుల నుండి జీఎస్టీ కింద 10,890 రూపాయలు వసూళుచేశారు. ఈకార్యక్రమంలో ఎక్సైజ్ ఉరవకొండ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, ఎస్ఐ పోతులయ్య సిబ్బంది ఉన్నారు.



చెక్‌పోస్టును తనిఖీ చేస్తున్న డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ రామ్మోహన్‌రెడ్డి

**అక్రమమద్యం రవాణాను అరికట్టండి :** కర్నాటకనుండి వచ్చే వాహనాలను పకడ్బందీగా తనిఖీలు చేసి అక్రమ మద్యం రవాణాను అరికట్టాలని డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి రామ్మోహన్‌రెడ్డి ఆదేశించారు. విడపనకల్లు మండలం రాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోగల విడపనకల్లు, డోనేకల్లు చెక్‌పోస్టులను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు అధికారి శ్రీరాములు, ఎస్ఐ వీరాస్వామిలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ జయనాధ్‌రెడ్డి, ఎక్సైజ్ ఉరవకొండ ఇన్‌స్పెక్టర్ రవిచంద్ర, ఎస్ఐ పోతులయ్య సిబ్బంది ఉన్నారు.

## నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



నూతన బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తదితరులు


**పుట్టపర్తి టౌన్, జూన్ 27, ప్రభాతవార్త**

ప్రయాణికుల క్షేమమే ఆర్టీసీ సంస్థ ధ్యేయమని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ లో శుక్రవారం 3 నూతన ఆర్టీసీ బస్సులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తోపాటు ఆర్టీసీ రాయలసీమ రీజియన్ చైర్మన్ పూల నాగరాజు,మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్ ఎం, మధుసూదన్ లు హజరయ్యారు. పుట్టపర్తి టూ సికింద్రాబాద్, పుట్టపర్తి టూ ఒంగోలు,నెల్లూరు కు నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, సత్యసాయి జిల్లా పుట్టపర్తి ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమని పేర్కొన్నారు. బాబా 100 వ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఈ ప్రపంచ ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి కి దేశ విదేశాల నుంచి లక్షలాది మంది భక్తులు విచ్చేస్తుంటారని అందుకు తగ్గట్లుగా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసే విధంగా ఆర్టీసీ తగిన చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ రిజియనల్ చైర్మన్ పూల నాగరాజును కోరారు. ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కూటమి ప్రభుత్వం కల్పిస్తోందని వెల్లడించారు. రాయలసీమ ఆర్టీసీ రీజినల్ చైర్మన్ పూల నాగరాజు మాట్లాడుతూ , ప్రయాణికుల సౌకర్యం ఆర్టిసి సంస్థ ప్రజలకు తగ్గట్లుగా నూతన ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తోందని రాష్ట్రవ్యాప్తంగా ఈ ఏడాది కాలంలోనే 1400 ఆర్టిసి బస్సులను మంజూరు చేస్తే అందులో రాయలసీమ రీజియన్ మాత్రమే 780 బస్సులను మంజూరు చేసినట్లు తెలిపారు . ప్రజల క్షేమమే ఆర్టీసీ సమస్త ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, కూటమి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో వైకాపా నాయకుడు మృతి

**అమరాపురం జూన్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కేంకెర గ్రామానికి చెందిన వైకాపా నాయకుడునాగరాజు(45) గుండెపోటుతో శుక్రవారం మృతి చెందారు. ఈ సందర్భంగా వైకాపా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు, నియోజకవర్గ వైకాపా ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పర్లపల్లి శివన్న, వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ సీనియర్ నాయకులు చిత్తయ్య, నటరాజు, ఓబులేష్, బీడీ మూర్తి, నంజుండ, సత్యనారాయణ, హాలుకూరు సురేష్ తదితరులు అతని భౌతిక కాయనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడికి ఒక కూతురు కొడుకు తో పాటు ప్రస్తుతం భార్య గర్భవతి. ఆ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని బీసీ సెల్ రాష్ట్ర వైకాపా ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజు భరోసా ఇచ్చారు.



పరామర్శిస్తున్న వైకాపా నాయకులు దృశ్యం

## వక్కలిగ సామాజిక వర్గానికి వెన్నుదన్నుగా ఉంటాం

### - స్థానిక ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్



కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేష్

**పావగడ, జూన్ 27 ప్రభాతవార్త**

పావగడ నియోజకవర్గంలోని వక్కలిగా సామాజిక వర్గానికి ఎల్లవేళలా వెన్నుదన్నుగా ఉంటానని స్థానిక ఎమ్మెల్యే, తుముల్ అధ్యక్షులు హెచ్‌వి వెంకటేష్ హామీ ఇచ్చారు. శుక్రవారం తాలూకా పాలనా యంత్రాంగం, వక్కలిగ సామాజిక వర్గం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నాడప్రభు కెంపేగౌడ 516వ జయంతోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. వక్కలిగ సామాజిక వర్గం చాలా శక్తివంతమైన సామాజిక వర్గం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఈ సమాజమే ప్రముఖ పాత్ర వహించిందన్నారు. రాబోయే కాలంలో డీకే శివకుమార్‌కు మంచి రోజులు వస్తాయన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. పావగడ తాలూకాలో అతిపెద్ద సోలార్ పార్క్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ కృషి మరువలేనిదన్నారు. తాలూకాలో వక్కలిగలు ఎటువైపు సపోర్ట్ చేస్తే వాళ్లే ఎమ్మెల్యేగా గెలుపొందుతారన్న అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. మీ పిల్లలను విద్యావంతులను చేయాలన్నారు. రాబోయే సంవత్సరంలో ఇదే కార్యక్రమానికి డి.కే శివకుమార్‌ని పిలిపించే బాధ్యత నాదేనని హామీ ఇచ్చారు. పావగడ పట్టణంలో కెంపేగౌడ సర్కిల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే తిమ్మరాయప్ప మాట్లాడుతూ.. వక్కలిగ సామాజిక వర్గం వారికి పుట్టుకతోనే నాయకత్వ లక్షణాలుంటాయన్నారు. మీ సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తులు విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. జెడియస్ నాయకుడు వక్కలిగ సామాజిక వర్గ విద్యార్థి నిలయానికి 50 లక్షలు మంజూరుచేయాలని ఎమ్మెల్యేనికోరారు. తమపిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలని అప్పుడే మన సామాజిక వర్గం అన్ని రంగాలలోనూ అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతిభావంత విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందించి సత్కరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ వరదరాజులు, తిప్పే వీరన్న, జానకిరామ్, రంగే గౌడ, సత్యనారాయణ చౌదరి, ఎస్ వి గోవిందప్ప, డాక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**పావగడ, జూన్ 27 ప్రభాతవార్త**



పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు ఇతరాలు

పావగడ తాలూకాలోని అరసికెరె పోలీస్ స్టేషన్ పరిధిలో క్యాతగానహళ్ళి చెరువు సమీపంలో పేకాట ఆడుతున్న స్థావరం పై మధుగిరి డియస్‌పి మంజునాథ్ నేతృత్వంలో డియస్‌పి స్క్వాడ్ దాడి చేసి రూ.90వేలు నగదు, 25 బైకులు, 5 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకుని 8 మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో డియస్‌పి స్క్వాడ్ కె.బి.రామక్రిష్ణయ్య, దిలీప్ కుమార్, గణేష్, మను, మారుతి పాల్గొన్నారు.

## స్ఫూర్తి నింపే పారా క్రీడలు మన సమాజానికి గర్వకారణం...

### బీజేపీ నాయకులు హరీష్ .

**ధర్మవరం, జూన్ 27(ప్రభాతవార్త)**

పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ధర్మవరం మార్కెట్ యార్డులో నిర్వహించిన పారా స్పోర్ట్స్ ప్రచార యాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి వ్యక్తిగత కార్యదర్శి హరీష్ పారా అథ్లెట్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారా క్రీడలు కూడా సాధారణ క్రీడలకు సమానమైనవి. వీటిని పట్టించుకోవడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రభుత్వం పారా క్రీడాకారులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తోందన్నారు. వీరి కృషి, పట్టుదల మరెవరికీ తగ్గదని గర్వంగా చెప్పొచ్చని పేర్కొన్నారు. ప్రచార యాత్రలో భాగంగా పారా అథ్లెట్లు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ప్రజలలో స్ఫూర్తిని నూరిపోసారని తెలిపారు. కార్యక్రమానికి స్థానిక ప్రజలు, విద్యార్థులు, క్రీడాభిమానులు పెద్దఎత్తున హాజరై పారా క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మరియు మంత్రి సహకారంతో మరిన్ని అవకాశాలు అందుబాటులోకి రావడం పారా అథ్లెట్లకు భవిష్యత్తులో మరింత మెరుగైన విజయాలు సాధించేందుకు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చంద్ర, బిజెపి నాయకులు పోతుకుంట రాజు, జనసేన నాయకులు అరిగెల భాస్కర్, బీజేపీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లారీని ఢీ కొన్న వోల్వో బస్సు

### -7 మందికి గాయాలు - బాగేపల్లి ఆసుపత్రికి తరలింపు

**చిలమత్తూరు, జూన్ 27 ప్రభాతవార్త**




ప్రమాదంలో గాయపడిన ప్రయాణీకులు

44వ జాతీయ రహదారిపై జువారి షీట్‌నసమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ముందు వెళుతున్న లారీని వోల్వో బస్సు ఢీ కొన్న సంఘటనలో డ్రైవర్, క్లీనర్‌తో పాటు 5 మంది ప్రయాణీకులు తీవ్రంగా గాయపడ్డారు. హైదరాబాద్ నుండి బెంగుళూరుకు వెళుతున్న విఆర్ఎల్ ట్రావెల్స్‌కు చెందిన వోల్వో బస్సు కోడూరు చెక్‌పోస్టు వద్దకు రాగానే ముందు వెళుతున్న లారీని గమనించక నేరుగా లారీ వెనుక భాగాన్ని ఢీ కొందని పోలీసులు తెలిపారు. ఈ సంఘటనలో గాయపడిన వారిని బాగేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చిలమత్తూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా వుండగా గత రెండు నెలల క్రితం ఇదే ప్రాంతంలో ఓ ప్రైవేటు వోల్వో బస్సు ఇదే విధంగా సిమెంట్ లారీని ఢీ కొన్న సంఘటనలో 5 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఇది మరువకముందే తాజాగా ఈ ప్రాంతంలో ఇదే తరహా ప్రమాదం చోటు చేసుకోవడం గమనార్హం.

## కేసుల పురోగతిపై డిఎస్పి సమీక్ష సమావేశం

**గుంతకల్లు, జూన్ 27 ప్రభాతవార్త**



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి శ్రీనివాస్

గుంతకల్లు సబ్ డివిజన్ పరిధిలోని ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసుల పురోగతిపై డిఎస్పి శ్రీనివాస్ శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్లలో కేసులు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. ప్రధానంగా నైట్ బీట్‌లు క్రమం తప్పకుండా నిర్వహించి దొంగతనాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. అలాగే అసాంఘిక కార్యకలాపాలు, శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిఎస్పి పేర్కొన్నారు. ఈ సమావేశంలో వన్ టౌన్, టూ టౌన్, రూరల్ సిఐలు బి.మనోహర్, ఏపి మస్తాన్, ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

